తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

2 ఆగస్టు 2025

పేజీలు : 10






# అంగన్‌వాడీ చుట్టూ.. లోపించిన పారిశుద్ధ్యం

## దుర్వాసన, క్రిమి కీటకాలతో చిన్నారుల అవస్థలు



**న్యాల్ కల్, ఆగస్టు 01, (జనం సాక్షి) :** బాల్య దశలోనే చిన్నారులకు విద్య, మెరుగైన ఆరోగ్యం అందించాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది. పౌష్టికాహారం అందించి బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు మరింత మెరుగైన ఆరోగ్యం అందేలా అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ఐతే మండల కేంద్రమైన న్యాల్ కల్ లోని 4 అంగన్వాడి కేంద్రాల ఆవరణ అపరిశుభ్రత, దుర్వాసన, క్రిమి కీటకాలకు నిలయంగా దర్శనమిస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి దశాబ్దాలు గడుస్తున్న నేటికీ స్వతగా ఒక్కటంటే ఒక్కటి కూడా సొంత భవనం లేక అరకొర సౌకర్యాల మధ్య భవనంలో కొనసాగుతున్నాయి. నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో ఒక కేంద్రం గ్రంథాలయ భవనం, మరో కేంద్రం ఎస్సీ కమ్యూనిటీ భవనంలో కొనసాగుతోంది. మరో రెండు కేంద్రాలు మరొకర సౌకర్యాల మధ్య అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. కనీస సౌకర్యాలు లేక చిన్నారులు బాలింతలు, గర్భిణీలు, దశాబ్దాల తరబడి అవస్థలకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న ఏ వన్ అంగన్వాడి కేంద్రం అపరిశుభ్రతకు నిలయంగా దర్శనమిస్తోంది. కేంద్రం ఆవరణ స్థలం పశువుల పాకగా మారింది. వివిధ వాహనాల నిలయాలకు కేంద్రంగా మారింది. చెత్త, చెదారం, మురుగు, పైప్ లైన్ లీకేజీలు, క్రిమి కీటకాలు, దుర్వాసనతో చిన్నారులు అనునిత్యం నానా అవస్థలకు గురవుతున్నారు. అంగన్వాడీ కేంద్రానికి ఎదురుగానే గ్రామ పంచాయతీ కేంద్రం ఉన్న.. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారడం పట్ల బాలింతలు, గర్భిణీలు, పలువురు గ్రామస్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. వర్షాలు విరివిగా కురవడం పట్ల విద్యార్థులు, ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్యం పై మరింత దృష్టి సారించాలని.. ఓ వైపు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చిన ఫలితం కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రం ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి వాకిటి శ్రీహరి




**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి)** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఉట్కూరు మండల కేంద్రంలో ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన గ్రామీణ పేద ప్రజలకు ఆశావహమైన భవిష్యత్తు నెలకొంటోంది. ముఖ్యంగా గృహ భద్రత, ఆహార భద్రత, వివాహ సహాయం వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం అమలవుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ద్వారా నిరాశ్రయ కుటుంబాలకు గృహ కల్పన, రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడంలో ప్రభుత్వం కట్టుబాటుతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారులకు చెక్కులు, ప్రొసీడింగ్స్, కార్డులను మంత్రి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఘటన పునరావృతం కాకూడదు

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 1 (జనం సాక్షి)** గురుకులాలు,సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యానికీ తావులేదని, ఉండవల్లి జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల ఒక పాఠశాలలో జరిగిన ఘటనపై డిప్యూటీ వార్డెన్,సూపర్వైజర్‌లను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.



# ఏసీబీ వలలో ఆర్ఐ

**భూత్పూర్ ఆగస్టు01 జనంసాక్షి:** ఒక వ్యక్తి నుంచి రూ. 4000 లంచం తీసుకుంటూ భూత్పూర్ ఆర్ఐ ఏసీబీ అధికారులకు శుక్రవారం పట్టుబడ్డారు. వివిధ పనుల కోసం వచ్చే వారి నుంచి పెద్ద ఎత్తున రెవెన్యూ కార్యాలయంలో లంచాలు వసూలు చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. కళ్యాణ లక్ష్మి విషయంలో ఒక గ్రామానికి చెందిన వ్యక్తి ఆధారాలతో ఏసీబీ అధికారులకు సమాచారం పంపారు. దీంతో వ్యూహాత్మకంగా మిగతా10లో

# స్వర్ణకారులకు తోడుంటా

## తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కొడిపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి)** ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి, ఆధ్వర్యంలో గురువారం రోజు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ చారి, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ బిసిఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ సుధాకర్ చారి, మాజీ తెలంగాణ బీసీ కమిషన్ మెంబర్ ఉపేందర్ చారి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. విశ్వకర్మ కులంలో జన్మించిన స్వర్ణాకరులు బంగారం వృత్తి వ్యాపారం చేసుకుని జీవనాధారం పొందే స్వర్ణకారుల జీవితాలు రోజురోజుకీ దయానియంగా మారాయన్నారు. స్వర్ణకారుల కంటూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంది కానీ ప్రభుత్వాలు వారిని గుర్తించట్లేదన్నారు. విశ్వకర్మలు వృత్తి మిగతా10లో

## భాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

**రేవళ్లి, ఆగస్టు 01 (జనంసాక్షి)**
గోపాల్ పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బోడోల్ల చిన్నయ్య అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. గతంలో 2.50 లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే అందించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం మరల కుటుంబ ఆర్థిక స్థోమత సరిపోకపోవడంతో గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకి రమేష్ టౌన్ అధ్యక్షులు శివన్న, మండల ఇంచార్జ్ సత్యాశీల రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2.50 లక్షల రూపాయల ఎల్ఓసీని మంజూరు చేయించి ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇంచార్జ్ సత్యాశీల రెడ్డి, టౌన్ అధ్యక్షులు శివన్న, యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.



## సిపిఐ మహాసభలు జయప్రదం చేద్దాం : బాలకిషన్

**జడ్చర్ల ఆగస్టు 1 (జనం సాక్షి):** సిపిఐ మహబూబ్ నగర్ జిల్లా 23వ మహాసభలు జయప్రదం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ కోరారు. ఈనెల 5, 6 తేదీలలో మున్సిపాలిటీ పరిధిలోని గౌడ ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభల విజయవంతానికై పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చిరు, వీధి వ్యాపారస్తులతో మాస్ ఫండ్ విరాళాలను సేకరించారు. హాజరైన బాలకిషన్ మాట్లాడుతూ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబ శివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై పార్టీ భవిష్యత్తు కార్య చరణ, ప్రజా సమస్యల పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తారని అన్నారు. మహాసభలకు జిల్లా వ్యాప్తంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమం లో మండల పార్టీ కార్యదర్శి భాగి కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు అల్వాల్ రెడ్డి, చాంద్ పాషా మహేష్ ఆంజనేయులు నరసింహ కుమార్ లింగయ్య మహిళా సంఘం నాయకురాలు భార్గవి ఇందిరా సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి అండగా ద్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ ఆగస్టు 01 (జనం సాక్షి)**
మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బోయ బాలమణెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డియన్ఆర్) మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5000/- అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు అఖిల్, సురేష్, నరసింహ్మ, సతీష్, సందీప్, శ్రీకాంత్, హరీష్‌లి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జడ్పీ సీఈవో

**- ఫ్రైడే డ్రైడే ను తప్పక పాటించాలి : జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి**

**జడ్చర్ల ఆగస్టు1 (జనం సాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా 2వ వార్డులో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనితీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా కాలనీలలో పర్యటించి నీటి కుళాయిలను, సంపులను పరిశీలించి, నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని ప్రజలకు తెలిపారు. 27వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కాలనీ ప్రజలు తమ చుట్టు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5వ వార్డులో పర్యటించి శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది కాలనీలను శుభ్రపరచడంలో ఆలస్యం వహించద్దని, వర్షాకాలంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, అలాగే మున్సిపాలిటీలో ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, నీరు నిలువ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు.



**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను ఇవ్వండి – కౌన్సిలర్ బుక్క మహేష్**

2వ వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఉచిత ఇసుకను ఇవ్వాలని జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి దృష్టికి కౌన్సిలర్ బుక్క మహేష్ తీసుకెళ్లారు. 2వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రారంభమై బేస్ మెంట్ దశకు చేరుకున్న ఇంతవరకు ఎలాంటి ఇసుకను అధికారులు అందించలేదని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్ మెంట్ నిర్మాణం వరకు 2 ట్రాక్టర్ల ఇసుక ఇవ్వాల్సి ఉన్న ఇంతవరకు ఇసుక ఇవ్వలేదని వెంటనే అధికారులు స్పందించి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకను అందించాలని అన్నారు. స్పందించిన జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి పై విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అనుమతుల మేరకు ఉచిత ఇసుకను సమకూర్చుతామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఏఈ మైనుద్దీన్, వార్డు ఆఫీసర్ కృష్ణయ్య, నాయకులు శివకుమార్, ఆసిఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవసరం మేరకు మాత్రమే తీసుకువెళ్ళాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 1 (జనం సాక్షి)**
వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయి కాబట్టి రైతులకు ప్రస్తుతం అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు కొనుక్కోవాలని కలెక్టర్ సూచించారు. శుక్రవారం పెబ్బేర్ మున్సిపాలిటీలోని కిసాన్ జంక్షన్ ఫర్టిలైజర్ షాపు, శ్రీరంగాపూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్‌లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. యూరియా 45 కిలోల బస్తాలు రూ. 266 చొప్పున, నానో యూరియా డబ్బాకు రూ. 265 చొప్పున అమ్ముతున్నట్లు ఫర్టిలైజర్ దుకాణం దారు వివరించారు. స్పందించిన కలెక్టర్ ఎరువులు యం.ఆర్.పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు ఉంటాయని చెప్పారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని అవసరానికి మించి ఇచ్చి కృత్రిమ కొరత సృష్టించవద్దని హెచ్చరించారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయాధికారికి సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఏపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో హైమావతి, సీఈవో శివకుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు5

## విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్**



**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి)**
విద్యా రంగంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మక్తల్ మండలంలోని మంతన్ గోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ యుఎస్‌పిసి తీసుకున్న దశల వారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను ఉపాధ్యాయులంతా కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 317 జీవన స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు వారి సొంత జిల్లాలకు పంపాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపియస్‌ను అమలు చేయాలని అన్నారు. తదితర 30 ప్రధానమైన డిమాండ్లతో యుఎస్ పిసి చేపట్టిన దశలవారి ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, మక్తల్ మండల ఉపాధ్యక్షులు అశోక్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, లక్ష్మీ నరసింహ చారి, సునంద, మంజుల, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు 102 కేజీల పసుపుతో అభిషేకం

**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస రెండవ శుక్రవారం పురస్కరించుకొని వాసవి మాతకు 102 కేజీల పసుపుతో అభిషేకం నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ తెలిపారు. ఆలయంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య మహిళామణులు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి చేపట్టి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మనసాని సరళ మాట్లాడుతూ శ్రావణమాసం మొదటి శుక్రవారం లక్ష పుష్పార్చన చేశామని, రెండవ శుక్రవారం సందర్భంగా 102 కేజీల పసుపుతో అభిషేకం చేపట్టామని. ఇక రాబోయే మూడవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం ఉంటుందని, నాలుగవ శుక్రవారం 102 కేజీల కుంకుమతో అభిషేకం, ఐదవ శుక్రవారం ముత్యాలతో అమ్మవారి కి అభిషేకం ఉంటుందని, ఆయా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున మహిళలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సెక్రటరీ వద్నాల్ సుజాత, కోశాధికారి శిరీష, సభ్యులు కట్ట ఉషారాణి, కొత్త మీరాబాయి, బోరిసెట్టి పద్మ, కల్వల ప్రసన్న, సృజన, ప్రత్యూష, లంకాల సుజాత, ఇతర మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

- ఒకే రోజు 394 రేషన్ కార్డులో పంపిణీ
- 10 ఏళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం
- వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి



**శ్రీరంగాపూర్ ఆగస్టు 1 (జనం సాక్షి)**
ప్రజా ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపూర్ మండలానికి సంబంధించి సర్వ వర్గ సామూహిక భవనంలో నిర్వహించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల గురించి ప్రజలు 10 సంవత్సరాలు ఎదురు చూసారని కానీ గత పాలకులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. పది సంవత్సరాల్లో గత పాలకులే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమందికి లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాని వారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరికైనా ఇప్పుడు మంజూరి కానీ పక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది ఒక బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నో రోజుల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు జారీ కాలేదన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, వనపర్తి జిల్లా డిసిసిబి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దారు రాజు, ఆర్ఐ రాధాకృష్ణ,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, ఆహార భద్రత కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

- స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలి
- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రా త్మకమని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా అసెంబ్లీ స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలనీ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు తెచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి కాంగ్రెస్ పార్టీ అనేక మార్పులు చేయడమే కాకుండా దానిని దుర్వినియోగం చేసిందనీ విమర్శించారు. అసెంబ్లీ స్పీకర్ సుప్రీం కోర్టుకు అనుగుణంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహాన్



**చిలప్ చేడ్, 01 ఆగస్టు జనంసాక్షి :**
మండల కేంద్రమైనటువంటి చిలప్ చేడ్ గ్రామంలో శుక్రవారం నాడు జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాణిక్యం చౌహాన్ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఇళ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారుల కు సూచిం చారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఇళ్ల నిర్మాణం చేపడితే బిల్లు త్వరగా చెల్లించే అవకాశం ఉంటుందని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## శ్రీ గిరీపై అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నారాయణపేట ఆగస్ట్ 01(జనం సాక్షి):**



నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని శ్రీ గిరీ పీఠంపైన కొలువైన భవానీ మాత ఆలయంలో పవిత్రమైన శ్రావణమాసన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తకోట శివానంద స్వామీ అధ్వర్యంలో భవానీ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, కుంకుమార్చన, అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**నారాయణపేట ఆగస్ట్ 01 (జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలోని అశోక్ నగర్ మలలాంబిక దేవి ఆలయంలో శ్రవణం శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కృష్ణ స్వామి వేద మంత్రాల మధ్య వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. కుంకుమార్చనలు, విశేష అలంకరణ, అభిషేకాలు, మహా మంగళహారతులు చేసి నైవేద్యం సమర్పించారు. పెద్ద సంఖ్యలో కాలని మహిళలు వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.





## ఈపాస్ ద్వారానే ఎరువులు అమ్మాలి : ఏడిఏ

**మల్దకల్ ఆగస్టు 1(జనంసాక్షి)** మండలంలోని ఎల్కూరు గ్రామంలో శుక్రవారం ఆగ్రో రైతు సేవ కేంద్రమును ఎడిఎ సంగీత లక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఈ పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని, స్టాక్ బోర్డు ఉంచాలని, ఎంఆర్పీ ధరలకే అమ్మాలని లేనిచో తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధ ంగా మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేకుండా రైతులకి చూడాలని సూచించారు. ఎరువు దుకాణాల దారులు రసీదులు కంపల్సరి రైతులకు ఇవ్వాలని,లేనిచో తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ఆర్టీసి అద్దె బస్సు దారుల నిరసన

- బస్సులు లేక ప్రయాణీకుల అవస్థ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట డిపోలో శుక్రవారం ఆర్టీసి అద్దె బస్సు దారులు మెరుపు నిరసనకు దిగడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. అద్దె బస్సు లు కదలక డిపోలో ఉన్న బస్సులు చాలక బస్సులు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకోలేక అవస్థలు పడ్డారు.అధికారుల నిర్లక్ష్యం తోనే అద్దె బస్సు దారులు మెరుపు నిరసనకు దిగడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందనీ ప్రయాణీకులు వాపోయారు.

## కేంద్రీయ విద్యాలయం స్థాపనకు స్థల పరిశీలన

**మల్దకల్ ఆగస్టు 1 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపనకు స్థలం పరిశీలన, ప్రస్తుత సంవత్సరంలో తాత్కాలికంగా ప్రారంభించడానికి మల్దకల్ మండల కేంద్రంలోని శుక్రవారంహరిత టూరిజం హెూటల్ ఎండోమెంట్ స్థలంలో ఏర్పాటు చేయుటకు కేంద్రీయ బృందం పరిశీలించారు. అనంతరం కుర్తిరావులచెరువు గ్రామం శివారులోని ప్రభుత్వ స్థలాన్ని అక్కడ కేంద్ర విద్యాలయం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,అసిస్టెంట్ కమిషనర్ పి కృష్ణవేణి, ప్రాంతీయ కార్యాలయం హైదారాబాద్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాయల్ ప్రియదర్శిని, కేంద్రీయ విద్యాలయ కర్నూల్ ప్రిన్సిపల్, హరిప్రసాద్,తహశీల్దారు ఝాన్సీరాణి,మండల విద్యాధికారి జి సురేష్,విద్యాశాఖ సూపరింటెండెంట్ వీరశేఖర్, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శాంతిరాజు, మండల సర్వేయర్ హరికృష్ణ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాల నూతన భవనం నిర్మించాలని డీఈవోకు వినతి

**సంగారెడ్డి, ఆగస్టు 01 (జనం సాక్షి)**
సదాశివపేట మండలంలోని నాగులపల్లి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనం నిర్మించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లకు నాగులపల్లి గ్రామపంచాయతీ వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు శివానంద్ గౌడ్ , నాగిశెట్టి, పద్మారావు మాట్లాడుతూ నాగులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని విద్యార్థులు ప్రతిరోజు భయం భయంగా పాఠశాలకు వస్తున్నారని అన్నారు. తరగతుల నిర్వహణ కష్టంగా ఉందని, 47 మంది విద్యార్థులకు కనీస టాయిలెట్ సౌకర్యం కూడా లేదని అన్నారు. పాఠశాల లో తరగతి గదులను నిర్మించాలని సుమారు 200 మంది గ్రామస్థుల సంతకాల సేకరణ చేసి, వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలోనే పాఠశాల నూతన భవనం నిర్మించాలని, జిల్లా కలెక్టర్ కు, సంబంధిత అధికారులకు కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల గదుల సమస్య తన దృష్టికి వచ్చిందని, కలెక్టర్ కు నివేదిక అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీరేశం, షఫీ పాల్గొన్నారు.

## హిందీని అందరూ నేర్చుకోవాలి : ఎంఈవో




**చిలప్ చేడ్, 01ఆగస్టు జనంసాక్షి :** జాతీయ భాష అయిన హిందీని అందరూ నేర్చుకోవాలని ఎంఈవో పి.విట్టల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిలప్ చేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ హిందీ జాతీయ భాషనే కాదు అంతర్జాతీయ భాష సుమారు 130 దేశాలలో ఈ భాషను మాట్లాడడం జరుగుతుంది కాబట్టి హింది ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని తెలియజేశారు. ఐఎఫ్‌పి ప్యానెల్ నిర్వహణ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రోజు ప్రత్యేక తరగ తులు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి చిలప్ చేడ్ మండల హింది ఉపాధ్యాయులు ఆర్ పి లు శంకర్ సింగ్, మహేష్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## దేవసేన రెడ్డి సేవలు చిరస్మరణీయం

**- జిల్లా నోడల్ ఆఫీసర్ ఎం హృదయరాజు**

**మల్దకల్ ఆగస్టు 1(జనంసాక్షి)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ దేవసేనారెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా దేవసేనారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మానకి హాజరైన ఇంటర్మీడియట్ విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ ఎం. హృదయ రాజు మాట్లాడారు. సమయపాలనకు, క్రమశిక్షణకు ,ఎదుటివారిని గౌరవించడంలో దేవసేనారెడ్డి ఆదర్శప్రాయము అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ జి కృష్ణ మాట్లాడుతూ వయసులో పెద్దవారైనా సరైన సమయానికి కళాశాలకు వచ్చి విద్యార్థులతో మమేకమవుతు ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను బోధిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తూ మార్గదర్శకంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం రఘునాథ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగస్వామి, గద్వాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.వీరన్న, సీనియర్ లెక్చరర్ దేవేందర్ రెడ్డి, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి,రాఘవేందర్, మాధురి, నీలవేని, శ్రీకాంత్ ,బాలకృష్ణ,సుధాకర్, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు,30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్, ఆగస్టు నెల 31వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు,ఊరేగింపులు,ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు




నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండాపై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించి నట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమ తులు తీసుకోవాలని ఎస్పి తెలిపారు.

## 18వ మహా పాదయాత్రకు తరలిరండి

**వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు**



**సంగారెడ్డి, అగస్టు 01 (జనం సాక్షి)**
ఈనెల 3 ఆదివారం నిర్వహించనున్న 18వ మహా పాదయాత్రకు వీరశైవ లింగాయత్‌లు భారీ సంఖ్యలో తరలి రావాలని వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం పురస్కరించుకొని ఈనెల 3న వీరశైవ లింగాయత్ మహాపాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం 18వ మహాపాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని పాదయాత్ర కార్యక్రమానికి జిల్లాలోని వీరశైవ లింగాయత్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పటాన్చెరువు జేపీ కాలన్ రోడ్‌లో గల శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బయలుదేరి ఇంద్రేశం, బొంతపల్లి శ్రీ విరభద్ర స్వామి దేవాలయం వరకు మహాపాదయాత్ర ఉంటుందన్నారు. భారతీయ సంస్కృతిని పూర్తిగా మర్చిపోయి చెడు వ్యసనాలకు యువత బానిసలు అవుతున్నారని, భగవంతుని దర్శించుకుంటే పాపాలు తొలగిపోతాయని ఆయన అన్నారు.

**లోక కళ్యాణార్థం 18వ మహా పాదయాత్ర**
మహా పాదయాత్రలో పాల్గొనే శ్రేయోభిలాషులు తప్పుకుండా శివ పంచాక్షరి (ఓంనమ నాయ మంత్రం పఠిస్తూ, కాషాయ జెండాను చేతిలో పట్టుకొని నడవాలన్నారు. భక్తులు పైలట్ వాహనాన్ని అనుసరించి పాదయాత్ర జాగ్రత్తగా క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లు : 8332023856, 9704884129, 9849695194, 8121558495 సంప్రదించాలని సూచించారు.

## భూ బాధితులకు చెక్కుల పంపిణీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం లో బాగంగా భూములు కోల్పోతున్న దామర గిద్ద మండలం లింగ రెడ్డి పల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పజెప్పి ఇవాళ తమ చెక్కు లను తీసుకోవడం జరిగిందనీ ఆర్డీవో రామచంద్ర నాయక్ తెలిపారు.

శుక్రవారం లింగా రెడ్డిపల్లిలో 1.33 ఎకరా లలో11 మంది రైతులకు రూ.26,27,364 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వేల మంది రైతు లకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగిందని అలాగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డికి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివరెడ్డి, మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఇదప్ప అలగే శ్రీనివాస్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు, పేట యువ జన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్ రంజిత్ కుమ్మరి శ్రీనివాస్ మెయిన్ పాల్గొన్నారు.

## 12వ వార్డులో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి




**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి)**
12వ వార్డులో మంచినీటి సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని స్థానిక నివాసితులు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. మఖ్తల్ మున్సిపల్ పట్టణంలోని 12వ వార్డులో సుమారు 10 నుంచి 15 కుటుంబాలు గత ఏడు-ఎనిమిది సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. శుద్ధి చేసిన తాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఈ కుటుంబాలకు, ప్రస్తుతం తాగునీటి కొరత ఒక పెద్ద సమస్యగా మారింది. వార్డు నివాసులు గతంలో తమ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్లకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదని వాపోయారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తమకు నీటి కనెక్షన్లు మంజూరు చేసి, తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. తాగునీటి సమస్యను పరిగణనలోకి తీసుకుని, తక్షణమే చర్యలు తీసుకోవాలని 12వ వార్డు వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కమీషనర్ శంకర్ నాయక్ స్పందిస్తూ సంబంధిత వార్డ్ అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కాలనీ వాసులు తెలిపారు. 12వ వార్డు సభ్యులు గద్వాల్ శామ్ సుందర్,కే. నర్సింహా, కే.ఆంజనేయులు, డి.శ్రీనివాసులు, కే.చంద్రప్ప, జె. శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి,ప్రవృత్తులకు వన్నె తెచ్చిన శంకర్ గౌడ్

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,ఆగష్టు01 (జనంసాక్షి):** ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, సాహిత్య పోషకుడిగా అంకితభావంతో పని చేసిన శంకర్ గౌడ్ తన వృత్తి, ప్రవృత్తులకు వన్నె తెచ్చారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. తాను గడించిన అపార అనుభవాన్ని సమాజహితం కోసం వినియోగించాలని ఆయన సూచించారు. యాపర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడిగా పనిచేస్తూ జూలై31వ తేదీన పదవీ విరమణ చేసిన పలుస శంకర్ గౌడ్ తో పాటు ఆయన సతీమణి శైలజను శుక్రవారం జిల్లా కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ నందు ఉపాధ్యాయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పత్రికా ప్రతినిధులతో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రితో పాటు మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శంకర్ గౌడ్ వీడ్కోలు సభ రోజు తన పుట్టినరోజు కావడం యాదృచ్చికం అయినా ఈ మధుర స్మృతులు సమాజములో నూతన పాత్ర పోషించటానికి నాంది కావాలని ఆకాంక్షించారు. సాహితీ కళావేదిక ప్రారంభించి ఎందరో కళాకారులను, సంస్కృతి సాంప్రదాయాలను సమాజానికి తెలియజేసినారని వారి మున్ముందు చేయబోయే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని హామీ ఇస్తూ, మరోసారి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు చేరాలంటే గురువుల బోధన,ఆశీర్వాదం ముఖ్యమని, అటువంటి ఉపాధ్యాయ వృత్తిని నిర్వర్తించిన శంకర్ గౌడ్ ధన్యజీవి అని కొనియాడారు. శంకర్ గౌడ్ వృతి ఉపాధ్యాయుడు అయిన ప్రవృతి రీత్యా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు,సమాజ సేవలు చేశారని,ఆయన స్థాపించిన కళా సాహితీ వేదిక భవిష్యత్తు తరాలకు మార్గదర్శనమైందని అన్నారు. వనపర్తి సంస్థానం విద్యకు,సాగునీరు,తాగు నీటి రంగాల అభివృద్ధికి గత పాలకులు పెట్టింది పేరని, అటువంటి వనపర్తిని పాలకులు ఎవరైనా సరే బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని సూచించారు. వివిధ రంగాల ప్రముఖులు, సాహితీ వేత్తలు గట్టు యాదవ్, వామను గౌడ్, వాకిటి శ్రీధర్,పలుస రమేష్ గౌడ్,నందిమల్ల అశోక్, ఉపాధ్యాయులు రవిప్రసాద్,కంటే ఆంజనేయులు, వరప్రసాద్, జనజ్వాల రాధాకృష్ణ, రాజారాం ప్రకాష్,షేక్ జహంగీర్,బండారు కృష్ణ,ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, ఆవుల రమేష్,యుగంధర్ రెడ్డి,చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# బలవంత భూసేకరణ ఆపండి

## సిపిఎం జిల్లా సభ్యులు అతిమేల మానిక్



**కొండాపూర్ ఆగస్టు 1 (జనం సాక్షి)** పరిశ్రమల కోసం రైతుల నుండి బలవంత భూసేకరణ ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు అతి మేల మాణిక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాందాపూర్ గ్రామంలో సిపిఎం బృందం పర్యటించారు. పర్యటనలో భాగంగా మాట్లాడుతూ మాందాపూర్‌లో గల సర్వే నెంబర్ 22 సుమారు 300 ఎకరాల భూమిని గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అలాంటి రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు. రైతులకు 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో వృద్ధప్య వితంతు పెన్షన్లు రూ.2016/- ఉన్న 4016/- చేస్తామని, వికలాంగుల పెన్షన్ 3016/- నుండి రూ.6016/- ఇస్తామని ఎన్నికలలో వాగ్దానాలు చేశారని ఇప్పటివరకు ఇవ్వలేకపోయారని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్కర్లకు, కాంట్రాక్ట్ కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, శాఖ కార్యదర్శి సుధాకర్, అమృతమ్మ, రమేష్, సంజీవులు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, విక్రం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పేరుతో మొక్కను నాటిన మంత్రి



**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి)** కన్నతల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి అన్నారు. మక్తల్ మండలంలోని సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో మంత్రి డా. వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాన్ని కాపాడాలని అన్నారు. మా తల్లి రాములమ్మ పేరుతో మొక్కను నాటుతున్నానని, మీరు కూడా మీ తల్లుల పేరుతో మొక్కలు నాటి వాటిని రక్షించాలిలని విద్యార్థులకు సూచించారు. అలాగే సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు ఈవిధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీఆర్‌డీవో, ఎంపీడీవో, ఏపీఓ, ఈసీలు, తహసీల్దార్లు, పంచాయితీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పిహెచ్‌సిలో డిఎంహెచ్‌ఓ తనిఖీలు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 1 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు పరిధిలో ఉన్న జమ్మిచేడు సబ్ సెంటర్‌ను శుక్రవారం డిఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్ధప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం కాబట్టి సిబ్బంది చేపట్టిన డ్రైడే రిపోర్టులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఫ్రైడే నిర్వహించాలని,గ్రామ ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ చేయాలని, వ్యాధులపై అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు. ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి,ఆరోగ్య విస్తరణ అధికారి రవిచందర్, ఎన్సీడీ జిల్లా సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, ఏఎన్ఎం శోభారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇప్పించండి

**మఖ్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి) :** మక్తల్ నారాయణ పేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని కోరుతూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ వాకటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. నిర్వాసితులు మాట్లాడుతూ బలవంతపు భూసేకరణ ఆపాలని కోరారు. నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకటరామిరెడ్డి, అధ్యక్షులు మచ్చన్దర్, ఉపాధ్యక్షులు ధర్మరాజు, సంఘం నాయకులు గోపాల్ రెడ్డి, తరుణ్ రెడ్డి, ఆంజనేయులు, గోవిందరాజ్, మహేష్ కుమార్ గౌడ్, మొగులప్ప, లక్ష్మీకాంత్, హనుమంతు, రాఘవేందర్ రెడ్డి, తిమ్మారెడ్డి, జిలాని, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పాదయాత్రకు తరలివెళ్లిన నాయకులు



**రాయికోడు,ఆగస్టు 1 (జనం సాక్షి)** ఆందోల్ నియోజకవర్గంలోని జోగిపేటలో ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం కొనసాగిన పాదయాత్ర కార్యక్రమానికి రాయికోడు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారిగ తరలి వెళ్లారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డిల ఆధ్వర్యంలో 120 వాహనాలలో సుమారు 1200 మంది కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పటేల్, ఎం యేసయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, నాయకులు మహంకాళి,చరణ్, జ్ఞానేశ్వర్, తులసి దాస్, యు పండరి, భాసిత్ పాటిల్, నాగభూషణం, ఆర్ రాజు, ఎండి రఫీక్, ప్రవీణ్ కుమార్,శాంత కుమార్, ఒగ్గు శ్రీనివాస్, కే సంగారెడ్డి, టీ బక్కన్న, ఒగ్గు మాణిక్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం

**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి) :** ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఘనంగా ఆటో డ్రైవర్లను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బి.గోపాలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1న ప్రపంచ దేశాలన్నీ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఆటో డ్రైవర్లు మన దేశాన్ని కదిలించే చక్రాలని అన్నారు. మన రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారని, వారి కష్టాలను యోగక్షేమాలను ప్రభుత్వం చూడాలని, వారికి ప్రత్యేక కార్పొరేషన్ వెయ్యి కోట్లతో ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆటో డ్రైవర్లకు డబల్ బెడ్ రూమ్ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. 50 ఏళ్లు నిండిన ఆటో డ్రైవర్‌కు 5000 పింఛన్ మంజూరు చేసి, ప్రభుత్వము బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ప్రమాద బీమా, జీవిత బీమా ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీఏ, పోలీస్, ఆర్టీసీ అధికారుల దాడులను ఆపాలని, అధిక పెనాల్టీలను నిషేధిం చాలని, వారి పిల్లలకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆటో డ్రైవర్లకు భవనాన్ని నిర్మించి ఇవ్వాలని, ఆటో ఇన్సూరెన్స్ పై 50% రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆటో డ్రైవర్లు డిటిఎస్ నాగరాజ్, దేవా, ఖలీల్, శివకుమార్, రఫీ, రాజు, నరేష్, కృష్ణమూర్తి, బుల్లెట్ రఫీ, భీమేష్, నవీన్ కుమార్, జి .శేఖర్, మొహమ్మద్ అలీ, జి. చందు, మన్సూర్ అలీ, మొహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.





## ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 01 (జనం సాక్షి)**
ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భూమయ్య కాలనీలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ చేశారు. ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారు.


## కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డికి ఘనంగా సన్మానం



**కల్హేర్ ఆగస్టు 01 (జనం సాక్షి)**
కల్హేర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు యెన్నం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మధుసూదన్ రెడ్డిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతలు ప్రజల అవసరాలు తీర్చడంలో ఎల్లవేళల సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అరవింద్, పండరి, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

**ఉర్కొండ ఆగస్టు 01 (జనం సాక్షి)**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించాలని మండల ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. మండలంలోని బొమ్మరాసిపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం, త్వరగా పనులు ప్రారంభించుకొనుటకు సూచనలు చేశారు. బొమ్మరాసిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, అభ్యాసనం, భోజనం వివరాలను అడిగి తెలుసుకోవడం, విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించుటకు ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం బొమ్మరాసిపల్లి గ్రామ సభలో పాల్గొని గ్రామ అభివృద్ధి, సమస్యలపై అవగాహన కల్పించి పంచాయతీ అవార్డ్స్ కు సంబంధించిన అంశాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంలో లక్ష్మణ్( ఎంపీఓ), తరుణ్, (ఏ. ఈ. హౌజింగ్), శ్రీనివాసులు, పద్మ పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 20 కోట్ల పనులను ఆపింది

- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సహకారంతోనే సిద్దిపేట పట్టణం అభివృద్ధి..
- తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే సంస్కృతి మీది
- సిద్దిపేట పై కక్ష సాధింపు చర్యలు మానుకొని నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలి
- అవగాహన లేకుండా కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త మాట్లాడడం సిగ్గుచేటు
- సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు



**సిద్దిపేట బ్యూరో ఆగస్టు 1 (జనం సాక్షి)**
తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే సంస్కృతి మీదేనంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లపై సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సూచన మేరకు అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అమృత్ పథకం కింద మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చొరవ వల్ల నిధులు రావడంతో, వారి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకున్నట్లు తెలిపారు. అప్పుడైనా, ఇప్పుడైనా తెలంగాణ ప్రజలకు అండగా పెద్ద దిక్కుగా ఉన్నది కేవలం కేసీఆర్ అని అన్నారు. అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూములు అందించిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం అవకాశం ఇస్తే, అట్టి రేషన్ కార్డులనే మీరిచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కోతల ప్రభుత్వమని నిలవడలేని చేతగాని ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మారారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సిద్దిపేట మున్సిపల్ పరిధిలో రూ. 20 కోట్ల మేర అభివృద్ధి పనులకు నిధులను ఆపినట్లు తెలిపారు. 1వ వార్డులో కాకుండా సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 43 వార్డులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిధులు తీసుకువస్తే స్వాగతిస్తామన్నారు. ఎన్‌డీఎఫ్ ఫండ్ కేవలం కాంగ్రెస్ కౌన్సిలర్లు 5 వార్డులకు ఇస్తే మిగతా వార్డులు ఎటుపోవాలని ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పందించి నిధులను సమానంగా అన్ని వార్డులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట అభివృద్ధిపై కక్ష సాధింపు చర్యలు సరికాదని సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ మంత్రులు పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహలు మున్సిపల్‌ను సందర్శించి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే హరీశ్ రావు 90శాతం పనులను పూర్తిచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మిగిలిన 10 శాతం చేసేందుకు కూడా నిధులు కేటాయించక పోవడం దారుణం అన్నారు. పలువురు కాంగ్రెస్ మహిళ కౌన్సిలర్లను అడ్డుపెట్టుకుని వారి భర్తలు రాజకీయం చేయడం బాధాకరమని తెలిపారు. అవగాహన లేకుండా ఓ కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అధికార ప్రతినిధివైతే నీ పార్టీకి పని చేసుకోవాలని, నీకెంత, నాకెంత అంటూ ఇంచార్జికి ఓ రేటు ఆయనకో రేటు పెట్టుకొని పైరవీలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, బర్ల మల్లికార్జున్, అరవింద్ రెడ్డి, ప్రవీణ్, సద్ది నాగరాజు, సాయన్నిగారి సుందర్, గుండ్ల యోగి, సతీష్, వడ్ల కొండ సాయి, కో అప్షన్ సభ్యులు మేర సతయ్య, సయిద్, నాయకులు వంగ తిరుమలరెడ్డి, అత్తర్ పటేల్, మోహిజ్, బింగి రాజేశం, బచ్చు రమేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలకు రూ.60 వేల విరాళం

ఆలయ నిర్వాహకులకు అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు, ఆగస్టు 1,(జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలో దేవాలయాలకు యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. 60 వేల విరాళం అందించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బోర్ మోటార్ కోసం రూ.10 వేలు, రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించే మదేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు అందించారు. ఈ మేరకు శుక్రవారం సిద్దన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరం అన్నారు. గ్రామస్తులు అందరికీ ఎల్లవేళలా దైవం సహాయ సహకారాలు అందించాలని, శక్తిని ప్రసాదించాలని వర్షాలు పడి ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకారం చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డిని రజక సంఘం సభ్యులు, హనుమాన్ దేవాలయాల ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగు పురేందర్, కత్తుల జనార్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భూపతి రెడ్డి, శ్రీకర్ రెడ్డి రజక సంఘం సభ్యులు బండి ప్రశాంత్, గణేష్, పరశురాములు, మల్లేశం, తిరుపతి, ఎన్న రాజు, కాచగోని నర్సింలు, బొల్లు సంపత్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**సదాశివపేట ఆగస్ట్ 1(జనం సాక్షి) :** సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని సిపి ఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని ఆత్మకూరులో బస్తీ బాటలో భాగంగా గ్రామం లో పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సర్వే నం170లో సుమారు 20 సంవత్సరాల క్రితం 6 ఎకరాలు భూమిని కొనుగోలు చేసిందని అన్నారు. ప్రభుత్వం స్థలంలో ఇండ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ నేటికీ లబ్ధిదారులకు పొజిషన్ చూపలేదని అన్నారు. ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి పట్టాలు పంపిణీ చేసినా, ప్రజలకు పొజిషన్ చూపక పోవడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. యువత కు ఉపాధి చూపించా లని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 2500/ చెల్లించాలని అన్నారు. ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని అన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేయాలనీ అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వి ప్రవీణ్, గ్రామ నాయకులు పుష్పమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

**ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 126 మంది బాల కార్మికులకు విముక్తి**

**బాల కార్మికులను పనిలో పెట్టుకున్న 81 మంది పై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 01(జనం సాక్షి)** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అని, బాల కార్మికులకు విముక్తి కల్పించడానికి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలకార్మికులకు విముక్తి కల్పించి, పాఠశాలలకు పంపించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. గల నెల రోజులుగా జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-11లో భాగంగా వివిధ శాఖలు, పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సి.డబ్ల్యూ.సి, డి.సి.పి.యు. విద్యాశాఖ, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్-11 ను విజయవంతం చేయడం జరిగిందన్నారు ఆపరేషన్ ముస్కాన్ -11 టీంను జిల్లా ఎస్పీ అభినందించారు. ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 126 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని, వీరిలో 119-మంది బాలురు, 07-మంది బాలికలు ఉన్నారని, బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమా నులపై 81 కేసులు నమోదు చేయడం జరిగిందనన్నారు. కేసులు పెట్టిన వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయిం చినా, పశు వుల కాపరు లుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలో నూ పని చేయించడం, చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అ వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు ఎవరైన కనిపించినట్లయితే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.

# ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**అయిలయ్య సేవలు మరచిపోలేనివి**

**సిద్దిపేట విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి**

**ఆకునూరులో హెచ్ఎం ఐలయ్య పదవీ విరమణ**




**చేర్యాల ఆగష్టు 01 (జనంసాక్షి) :** ఆకునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎంగా దండే అయిలయ్య చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆకునూరు జెడ్పిహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు ఐలయ్య పదవీ విరమణ వేడుకలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ పొందిన ఐలయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట డీఈఓ శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల మధ్య అందరితో కలిసి ఉద్యోగ జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ మంచి మనసుతో సౌమ్యుడిగా అందరిని సమన్వయం చేస్తూ ముందుకు నడిపారని ఆయన సేవలను కొనియాడారు. పదవీ కాలంలో చేసిన సేవలే గుర్తుండి పోతాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పదని, తాను చేసిన సేవలకు ఎప్పుడూ విద్యార్థుల, తోటి ఉపాధ్యాయుల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, కొమురవెల్లి ఎంఈఓ బీ.రమేష్, ఎంపీపీ హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య,టీ. శ్రీరాములు, శ్రీనివాస్, విశ్రాంత ఎంఈఓ లు మొగుళ్ళ నర్సింహా రెడ్డి, గుడ్డిపోచగల్ల రాములు, విజయలక్ష్మి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కోతి దాసు ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల నుండి శభాష్ గూడెం వరకు**

# రూ30 కోట్లతో రోడ్డు మరమ్మతులు

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామాల ప్రజలు, నాయకులు**



**చేర్యాల ఆగష్టు 01 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి కడవేర్గు, పెద్దరాజపేట, నాగపూరి గ్రామాలను కలుపుకొని శభాష్ గూడెం గ్రామం వరకు రోడ్డు మరమ్మతు కోసం ఎన్నో సంవత్సరాల కాలం నుండి ఎంతోమంది నాయకులకు అర్జీలు పెట్టిన ఈ గ్రామల ప్రజలకు ఎదురు చూపే మిగిలింది. తప్ప రోడ్ మరమ్మతు కాలేదు, ఇదే విషయం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేయగానే వెంటనే స్పందించి రోడ్డు, భవనాల శాఖ మంత్రివ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో 13కిలోమీటర్ల రోడ్డు 30 కోట్ల రూపాయలతో మంజూరు కావడం చేయించడంతో ఈ ప్రాంత నాయకులు ప్రజలు సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రోడ్డు,భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎంపీ చామలకు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందీగా రాకేష్ కృష్ణన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, రంగు శంకర్, తడక లింగం, తుమ్మలపల్లి లీల, ఎండి ఖాజా,తాళ్లపల్లి రమేష్,పాల లక్ష్మినారాయణ, సుద్దాల అశోక్,ఆడెపు చెంద్రయ్య, నరేందర్ , ముస్త్యాల యాదగిరి, వినీత్,ఖలీం, జవహరొద్దీన్, భాను,బుట్టి బిక్షపతి, గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## టీబి ముక్త్ భారత్ అభియాన్



**మల్దకల్ ఆగస్టు 1(జనంసాక్షి)** డిఎంహెచ్వో డాక్టర్. ఎస్. కె. సిద్ధప్ప ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం పోగ్రామ్ ఆఫీసర్ టీబీ డాక్టర్ జి రాజు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూపారాణి, విఠలాపురం గ్రామంలో రైతు వేదికలో టీబి హై రిస్క్ పాపులేషన్ ను స్క్రీనింగ్ నిర్వహించారు. 60 సంవత్సరాల పైబడిన వారు,అండర్ వెయిట్ పొగ త్రాగువారు,మద్యపానం సేవించువారు, ఓల్డ్ టీబీ పేషెంట్స్, హైరిస్క్ ఏరియాలో ఉన్నవారికి, రక్తపోటు డయాబెటిక్ ఉన్నవారికి గుర్తించి వారికి 80 ఎక్సరే పరీక్షలు,టీబి స్ఫూటుం 36, బిపి ఇతర 96 మందికి రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టీబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్, విఠలాపురం డాక్టర్ ప్రణిత, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సౌజన్యరెడ్డి, ఎంఎల్ హెచ్పి సూపర్వైజర్,శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్లుదేవన్న, జయ రాములు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, ఐసిటి సిల్యాబ్ టెక్నీషియన్లు,ఎక్రే టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**- ఉర్కొండ ఎస్ఐ కృష్ణదేవ**



**ఉర్కొండ, ఆగస్టు 01 (జనం సాక్షి)** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం అని ఉర్కొండ ఎస్ఐ కృష్ణదేవ తెలియజేశారు. శుక్రవారం నాడు మండలంలోని గుండ్ల గుంట పల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ దేవా మాట్లాడుతూ గ్రామాలలో కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చాలా ఉపయోగపడతాయని ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వ్యక్తులను గుర్తించడం సులభతరం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సాయిరూప, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు కొండల్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషణ సేవలు మెరుగుపడేందుకు శిక్షణ

**- వ్యవసాయ నిపుణుడు మన దీప్**



**చిన్నశంకరంపేట ఆగష్టు 01 (జనం సాక్షి) :** పశుపోషణ సేవలు మెరుగుపడేందుకు సమిష్టి శ్రమతో జ్ఞానాన్ని గ్రామాలకే తీసుకు వెళ్లే దిశగా సేహగల్ ఫౌండేషన్ అడుగు వేసిందని పశు కేంద్రం సహాయకుడు కృషి సఖి బాధ్యత దారుడు కే రాఘవేందర్ అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలో వేటర్నరీ క్లినిక్‌లో "కృషి సఖి"లకు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం పౌష్టికాహారం గర్భాశయ శుభ్రత పాల ఉత్పత్తిని పెంచే విధానాలపై కృషి సకులకు విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కే రాఘవేందర్, వెటర్నరీ వైద్యాధికారి గీతా మాలిక, వ్యవసాయ నిపుణుడు మన దీప్, ప్రాజెక్టు సమన్వయకర్త గౌతమ్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**హత్నూర, ఆగస్టు 1 (జనం సాక్షి) :** గుర్తు తెలియని వాహనం ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన ఆ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచాడు. హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కాసాల గ్రామ శివారులో గల ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద దౌల్తాబాద్- జోగిపేట ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఢీ కొట్టగా అతని రెండు కాళ్ళకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావమైంది. చికిత్స నిమిత్తం క్షతగాత్రున్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచాడు. మృతుడు గత కొంత కాలంగా దౌల్తాబాద్ పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ సంచరించే వాడని తెలిపారు. కాసాల గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ఉన్నత చదువుకు ఎమ్మెల్సీ కవిత చేయూత

**కొడిపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి)**

ఆర్థిక స్తోమత లేని అశ్రీత ఉన్నత చదువు కోసం ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆధ్వర్యంలో విశ్వకర్మ ఆడబిడ్డ ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ నారాయణగూడలో నివాసం ఉంటున్న షామీర్పేట అశ్రీత, తండ్రి షామీర్పేట నరేందర్ చారి, వృత్తి కార్పెంటర్ తండ్రి గత సంవత్సరం గుండెపోటుతో మరణించడం జరిగింది. తండ్రి మరణంతో పూర్తిగా కుటుంబ బాధ్యతలు తల్లి పై పడడంతో ఇంటర్మీడియట్ పూర్తయిన అశ్రీత తాతగారైన బాలా చారి, విషయం కొండోజు నరసింహ చారి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి అశ్రీత కుటుంబ పరిస్థితి తెలియజేయడంతో కంటతడి పెట్టిన ఎమ్మెల్సీ కవిత తన ఉన్నత చదువుకు కావలసిన పూర్తి బాధ్యత నేను తీసుకుంటానంటూ మాటిచ్చి ఇంజనీరింగ్ కొరకు మొదటి సంవత్సరానికి కావలసిన మొత్తం రూపాయలు 1,50,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నవీన్ చారి నాగరాజు చారి, రాజు చారి, అశ్రీత తో విశ్వకర్మ స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి పద్మా దేవేందర్ రెడ్డి ఆర్థికసాయం



**చిన్న శంకరంపేట, ఆగస్టు 01 (జనం సాక్షి)**

మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ధ్యానబోయిన సత్తయ్య గత వారం రోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే మెదక్ వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఇమ్మడి నరేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ అరికెల శ్రీహరి, మండల నాయకులు మెట్టు గణేష్, ధ్యానబోయిన భూమయ్య, గందే శ్రీశైలం, ఇమ్మడి రమేష్, నాయకులు, ధ్యానబోయిన వెంకట్, చిటుకుల లక్ష్మణ్, ధ్యానబోయిన రమేష్, సురేష్, శేరి నారాయణ, ధ్యానబోయిన శ్రావణ్, లింగం,విట్టల్, నాగరాజు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

**చేర్యాల ఆగస్టు 01 (జనంసాక్షి) :**

స్థానిక చేర్యాల మండల కేంద్రమైన చేర్యాల మున్సిపల్‌లోని 11వ అంగన్వాడి కేంద్రంలో చేర్యాల సెక్టార్ సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో ఆగస్టులో 1నుండి 8వ తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకునే జాగ్రత్తలు, తినే ఆహారంలో ఐరన్,కాల్షియం పదార్థాలు ఉండేలా చూడాలి, పుట్టిన బిడ్డకు తల్లిపాలు గంటలోపు కచ్చితంగా ముర్రుపాలు పట్టించాలని, తల్లులు కచ్చితంగా పిల్లలకు రెండు సంవత్సరముల వరకు ఇవ్వాలని సూచించారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకపోవడం వలన నీళ్ల విరేచనాలు, నిమోనియా, శ్వాసకోశ జబ్బులతో అనారోగ్యం పాలవుతారని వివరించారు. అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి, గర్భిణీలు,బాలింతలు, పిల్లల తల్లులు హెల్పర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 1(జనంసాక్షి):**

నాగర్ కర్నూలు జిల్లా కేందంలోని విశ్వ వికాస్ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా శుక్రవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అథితులుగా స్థానిక సి.ఐ.అశోక్ రెడ్డి, స్థానిక ఎస్.ఐ. గోవర్ధన్, అడ్వకేట్ బోనాసి రాంచందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాలను సేవించకూడదు అని, నేటి యువత మత్తు పదార్థాల బారిన పడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దు అని, దీనివల్ల కుటుంబాలు బజారు పాలు అవుతున్నాయి అని అన్నారు. ఇప్పటి నుంచి ఎవరైనా కల్తీ కల్లు, సారాయి, గంజాయి, కోట్కన్ వివిధ రూపల్లో వుండే మద్యం సేవించినా, మరియు మధ్యం తాగి వాహనాలు నడిపినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అని అన్నారు. కాబట్టి విద్యార్థులు శ్రద్ధగా చదువు కోవాలని అన్నారు. అనంతరం అడ్వకేట్ బోనాసి రామ్ చందర్ మాట్లాడుతూ, చట్టాల గురించి చెప్పడం జరిగింది. ఎవరైనా మద్యం అనగా కల్లు, సారాయి, వివిధ రూపాల్లో లభించే గంజాయి సేవించి నట్లు అయితే సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఈ మత్తు లో పడి నేటి యువత మధ్యలోనే చదువును ఆపేసి పోకిరి లా తిరిగుతున్నారని అన్నారు. కాబట్టి నేటి యువత చదువు కొని



గొప్ప స్థాయికి ఎదగాలని, మీ కళాశాలకు, మీ గ్రామానికి మంచి పేరు తేవాలని తేవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బి. ఎస్. ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ,బి. ఎస్. ఎఫ్. డివిజన్ అధ్యక్షులు బి. రామ్ చెందర్, బహుజన కళావేదిక జిల్లా అధ్యక్షులు గుడిపల్లి శ్రీకాంత్, కళాశాల ఇంచార్జి రాజవర్ధన్ రెడ్డి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

**- పవర్ మెక్ ఫౌండేషన్ ద్వారా యువతకు శిక్షణ - ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్**




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 01 (జనం సాక్షి)**

నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ పేర్కొన్నారు. పట్లూరు గ్రామంలో పవర్ మెక్ ఫౌండేషన్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల లోపు యువత దేశవ్యాప్తంగా 65శాంతం ఉన్నారని, ఆ యువశక్తి ని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఐఏఎస్ జయేష్ రంజన్ అన్నారు. అధునాతన మిషనరీ, కంప్యూటర్స్ వాడకం ఎక్కువైన నేపథ్యంలో నైపుణ్య వంతులైన యువత అవసరం ఎంతైనా ఉందని., ఉద్యోగ అవకాశాలకు తగ్గట్టుగా యువత శిక్షణ తీసుకోవాలన్నారు. పవర్ మేక్ ఫౌండేషన్ నిర్వాహకులు ఇలాంటి కార్యక్రమాలు చేసి యువతను ప్రోత్సహించాలని సూచించారు. డైరెక్టర్ రాజశేఖర్ కండెపు మాట్లాడుతూ పవర్ మెక్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ తీసుకొనవారికి ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. పవర్ మెక్ ఫౌం డేషన్ ద్వారా వెల్డింగ్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్, కన్స్ట్రక్షన్ హెల్పర్స్ తదితర కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు., ఉచిత భోజనం, వసతి సౌకర్యాల్ని కూడా కల్పిస్తున్నామన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల కల్పనలోను తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఉన్నత స్థాయి లో ఉన్నవారు సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సమాజ హితం కోసం సామాజిక బాధ్యత తో ముందుకు రావడం హర్షనియమని అయన అన్నారు. పవర్ మెక్ ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి, పవర్ మెక్ ఫౌండేషన్ అధినేత కిషోర్ బాబు, ప్రిన్సిపల్ విమల్ కుమార్, నందకిషోర్, ప్రభాకర్, భరత్ పురోహిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్.కిషోర్



**మానవపాడు,ఆగస్టు 01 జనం సాక్షి ) :** గద్వాల్ జిల్లాలో తనపర్యటన ముగించుకొని అలంపూర్ వస్తుండగా.. ఎర్రవల్లి కి వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి బైక్ పై వెళ్ళే క్రమంలో కారు బైక్ ఢీకొన్న విషయాన్ని గమనించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ తన వాహనాన్ని దిగి, తలకు గాయం కావడంతో రక్తం రాకుండగా బట్టకట్టి తనతో మాట్లాడి అంబులెన్స్‌లో ఎక్కించి హాస్పిటల్‌కు పంపడం జరిగింది.

## అమ్మమ్మ మృతితో అనాధ అయిన అలివేల

**- అండగా ఉంటానన్న ముంత మల్లయ్య యాదవ్**

**వీపనగండ్ల,ఆగష్టు 2(జనం సాక్షి)**

తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందడంతో అమ్మమ్మ వద్ద పెరిగిన మనవరాలుకు అమ్మమ్మ కూడా అకస్మాత్తుగా మృతి చెందటంతో మనమరాలు అనాధగా మిగిలిపోయింది. మండల కేంద్రమైన వీపనగండ్ల గ్రామానికి చెందిన వడ్డే బాల కిష్టమ్మ కు (55) ఇద్దరు కూతుళ్లు పెద్ద కూతురు శశికళకు కూతురు పుట్టిన కొన్ని రోజులకే భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో శశికళ కూతురును తీసుకుని తల్లి బాలకిష్టమ్మా వద్దకు వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. శశికళ అనారోగ్యంతో మృతి చెందడంతో బాలకిష్టమ్మా తన మనమరాలు అలివేలను తనే వద్దే స్థానిక



ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తుంది. బాలకిష్టమ్మా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందడంతో మనమరాలు అలివేల అనాధగా మిగిలిపోయింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ముంతా మల్లయ్య యాదవ్ మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. నాయకులు కురుమయ్య, శేఖర్, నరేందర్,లక్ష్మణ్,కృష్ణ, వీరబాబు తదితరులు ఉన్నారు.

## శివ్వంపేట ఏపీఎంగా పెంటాగౌడ్

**శివ్వంపేట ఆగస్ట్ 1 జనంసాక్షి:**



ఇందిరా క్రాంతి పథకం శివ్వంపేట ఏపీఎంగా పెంటాగౌడ్ మండల కేంద్రమైన శివ్వంపేట ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ ఏపీఎంగా పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్లిపోవడంతో ఆయన స్థానంలో మండలానికి ఐకేపీ ఏపీఎం గా పెంటాగౌడ్ రావడం జరిగింది. పెంటాగౌడ్ గతంలో 2012- 13 వ సంవత్సరంలో శివ్వంపేటలో ఐకేపీ సీసీగా పనిచేశారు. అయితే ఎపిఎం ప్రమోషన్‌లో ఆయన కామారెడ్డి వెళ్లడం జరిగింది. తిరిగి మెదక్ జిల్లాకు వచ్చి మనోహరాబాద్‌లో బాధ్యతలు నిర్వహించారు. అక్కడ నాలుగు సంవత్సరాలు పనిచేసీ శివ్వంపేటకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామైక్య మహిళా సంఘంలో లేని మహిళ లందర్నీ గుర్తించి వారిని సంఘాల్లో సభ్యులుగా చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వ లక్ష్యము ప్రతి మహిళ కోటీశ్వరులు చేయాలని ఉన్న ఉద్దేశాన్ని నా లక్ష్యంగా పెట్టుకొని బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

## నేడు ఆకునూరులో ఉచిత వైద్య శిభిరం

**చేర్యాల ఆగష్టు 01 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో 14 సంవత్సరాల అనుభవం, నైపుణ్యం కలిగి కొన్ని వేల మందికి ఆపరేషన్ ద్వార కంటి చూపుని ప్రసాదించిన కంటి వైద్య నిపుణులు డా.కె బాలకిషన్, డా.పీ.మాధవి ఆధునిక సాంకేతిక పరికరాల తో ఎర్పాటు చేసినటువంటి అధ్య కంటి హాస్పిటల్ వారు నేడు ఉచిత కంటి వైద్య శిభిరం నందు కంటి పరీక్షలు నిర్వహిం చనున్నారు. క్యాంప్‌కి వచ్చిన వారిలో కంటి ఆపరేషన్లు అవసరం వున్నా వారికి లెజర్ పద్ధతి ధ్వారా కంటి ఆపరేషన్లు చేయనున్నారు.



# నానో ఎరువులతో సుస్థిర దిగుబడులు

**- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్**

**కౌడిపల్లి ఆగస్టు1,(జనంసాక్షి)**

కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నాడు నానో ఎరువులు ఉపయోగించే విధానం, వాటి వలన కలిగే లాభాల గురించి మెదక్ జిల్లా వ్యవసాయ విభాగం, కృషి విజ్ఞాన కేంద్రం, కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులతో చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాంప్రదాయబద్ధంగా ఉన్నటువంటి డిఏపి, యూరియా వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులతో పాటుగా నేల నీరు కాలుష్యం ఏర్పడుతుంది. నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించ బడినటువంటి నానో ద్రవ రూపంలో యూరియా, డిఏపీలను వాడినట్లయితే రైతులకు తక్కువ ఖర్చుతో రైతులు సుస్థిర దిగుబడులు



పొందవచ్చని సూచించారు. అలాగే డాక్టర్ సంబాజి దత్తాత్రేయ నల్కర్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, కృషి విజ్ఞాన కేంద్రం వారు మాట్లాడుతూ... రైతులు సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబిస్తూ, పంట మార్పిడి చేస్తూ నేల యొక్క ఆరోగ్యం పెంపొందిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించడం జరిగింది. డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు మట్టి నమూనా పరీక్షల ఆధారంగా వివిధ పంటలలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక రాబడులు పొందాలని సూచించారు. ఏడిఏ రాజనారాయణ మాట్లాడుతూ నానో యూరియా, నానో డి.ఏ.పి విశిష్టతను రైతులకు వివరిస్తూ ఈ నానో ఎరువులు ఉపయోగించే విధానం రైతులకు తెలుపుతూ రైతులు ఈ నానో ఎరువులను విరివిరిగా వాడి మంచి లాభాలు పొందాలని సూచించారు. అలాగే కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధి రోషన్ మాట్లాడుతూ నానో ఎరువుల తయారీ విధానం, నానో ఎరువుల ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిధులైన భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**

**జడ్చర్ల, ఆగస్టు 1 (జనం సాక్షి):**

మున్సిపాలిటీ పరిధిలో సెట్విన్ ద్వారా యువతి యువకులకు అందించే టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్, ఎలక్ట్రీషియన్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. ఈనెల 8వ తేదీన రాష్ట్ర మంత్రులచే ప్రారంభించే 25వ వార్డులోని సెట్విన్ భవనాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈనెల 8న ప్రారంభమయ్యే సెట్విన్ కార్యాలయంలో మౌలిక వసతులు సమకూరుస్తామని, యువతీయులకు 3 నెలల పాటు అందించే శిక్షణ కోర్సులకు అయ్యే ఖర్చు మొత్తం రూ. 4.5 లక్షల రూపాయలను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమకూరుస్తారని, శిక్షణ శిబిరాన్ని పట్టణ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం 14వ వార్డు నల్లకుంటలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందించి ముగ్గు పోయించి, భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లత, రాజు, చైతన్య చౌహన్, రమేష్, నాయకులు నిత్యానందం, మాలిక్ షాకీర్, మీనాజుద్దీన్, ఆనంద్, బాలు, రఘు, భరత్, వెంకటేష్, కోనేటి నర్సింహులు, వార్డ్ ఆఫీసర్ శివకృష్ణయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిశువు ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరం

**- డాక్టర్ మంజు భార్గవి**



**చారకొండ, ఆగస్టు 1 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాలు అంగన్వాడి కేంద్రాలలో మెడికల్ డాక్టర్ మంజు భార్గవి, పిహెచ్ సీ వైద్యాధికారి సృజన అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాలాను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజు భార్గవి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవుతాయి. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. ప్రకృతి సిద్ధంగా లభించే పా లు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి.. తల్లి పాలతో పెరిగే పిల్లల మేధస్సు పరీక్షల్లో మెరుగ్గా ఉంటుందని ఆమె అన్నారు. అధిక బరువు మధుమోహం వంటి సమస్యలను తక్కువగా ఉంటాయని ఆమె అన్నారు. రెండు సంవత్సరాల వరకు తల్లి బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లులకు గర్భాశయ మరియు అండాశయం తో పాటు బెస్ట్ క్యాన్సర్ కూడా వచ్చే అవకాశాలు చాలా అరుదుగా ఉంటాయని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఏఎన్ఎం అలివేలు, అంగన్వాడి టీచర్ అన్నపూర్ణమ్మ, హెల్పర్ శ్రీదేవి, ఆశా వర్కర్లు సత్యవతి, రాములమ్మ, సువర్ణ, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు ఉచిత వ్యాధి నివారణ టీకాలను వేయించండి

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 01( జనం సాక్షి)**



గొర్రెలకు ఉచిత వ్యాధి నివారణ టీకాలను వేయించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెలలో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతు ందన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచిం చారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

**కౌడిపల్లి ఆగస్టు 1,(జనంసాక్షి)**



రైతులు ప్రత్యామ్నాయంగా వరి పంటకు బదులు ఆయిల్‌పామ్ పంటతో అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ, ఉద్యాన వన అధికారులు తెలిపారు. కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్‌లో 5 ఎకరాలు, తునికిలో 5 ఎకరాలలో ఆయిల్‌పామ్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఏఈఓ నరేందర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక, కొర్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**



**జడ్చర్ల, ఆగస్టు 1 (జనం సాక్షి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ సిటీ లీగ్ లో ఉషో కరాటే పోటీలలో విజేతలుగా నిలిచిన పట్టణానికి చెందిన విద్యార్థినీలు జి. కారుణ్య గోల్డ్ మెడల్, బి జస్మిత సిల్వర్ మెడల్, శ్రీహారిక బ్రాంజ్ మెడల్ సాధించడంతో విద్యార్థినీలను శుక్రవారం మినీ స్టేడియంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు సతీష్, రఘురాం గౌడ్, రమేష్, ఉమా శంకర్ గౌడ్ లు విద్యార్థినీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థినీలు కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పట్టణానికి పేరు ప్రఖ్యాతలు నిలపడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థినిలకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. కెఎఫ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ తాజుద్దీన్, సీనియర్ కరాటే మాస్టర్ కిట్టు, ఖాజా మొయి నుద్దీన్, లక్ష్మణ్, అబ్దుల్లా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను నియంత్రించేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 1 (జనం సాక్షి)**

వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో పని చేయాలని అన్నారు. ఆశ వర్కర్ల వద్ద జ్వరం, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. దోమల నివారణకు బ్లీచింగ్,ఆయిల్ బాల్స్, కిరోసిన్ వంటివి వినియోగించాలని, గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలిం చాలన్నారు. వైద్యసిబ్బంది పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

**రైతులకు యూరియా, ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచాలి**

రైతులకు యూరియా, ఫర్టిలైజర్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గద్వాల మండలంలోని గంజిలో ఉన్న చిన్న కిష్టయ్య ట్రేడింగ్ కంపెనీ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, యూరియా స్టాక్, నాణ్యత,ఈ-పాస్ నమోదు ప్రక్రియను పరిశీలి ంచారు. ప్రతి రైతు నుండి ఆధార్ వివరాలు సేకరించి మాత్రమే యూరియా విక్రయాలు జరగాలని, అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ బోర్డుపై స్పష్టమైన వివరాలు ప్రతిరోజూ ప్రదర్శించాలని, ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని ఆదేశించారు. ఎరువుల మొత్తం నిల్వలు, వినియోగ వివరాలతో సమగ్ర




నివేదికను తక్షణమే ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఏవైనా కొరతలు ఉంటే, వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు తోడుంటా..

నైపుణ్యం చాటడంలో దేశంలోనే మొట్టమొదటి స్థానం వారిది అన్నారు. 411 ఆక్ట్ తో స్వర్ణకారులు వెండి బంగారం వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఆక్ట్ యాక్ట్‌లో మార్పు జరిగే వరకు మీతో పాటు పోరాటం చేస్తూ మీకు అండగా ఉంటానన్నారు. మరోసారి మీ అందరిని విజ్ఞప్తి చేస్తూ స్వర్ణకారులు ఎలాంటి ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఈ సందర్భంగా స్వర్ణకారులకు ధైర్యం చెప్పారు. విశ్వకర్మ స్వర్ణకారులకు ఏ చిన్న సమస్య వచ్చినా కొండోజు నరసింహ చారి మీకు ఏ విధంగా తోడుంటున్నాడో అదేవిధంగా ఈ సభ ద్వారా మీకు మాటిస్తున్న విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలు కొండోజు నరసింహ చారి, నాకు ఎప్పటికప్పుడు వివరిస్తునే ఉంటాడు. మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవరకు మీకు నేను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడిపల్లి మండల స్వర్ణకార సంఘం సహాయ కార్యదర్శి నాగరాజు చారి, భువనగిరి జిల్లా అధ్యక్షులు బాలా చారి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అక్కాన్నపల్లి ఆంజనేయులు చారి, రామేశ్వర చారి, చందు, రవీంద్ర చారి, మహేష్ చారి,నరేందర్ చారి, గంగా భవాని, రాజు చారి, గోవింద చారి,ఆశ్రిత విశ్వకర్మ, సిద్ధిరములు చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఆర్ఐ

అధికారులు దాడులు చేసి మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఒక వ్యక్తి నుంచి రూ.4000 ఆర్ఐ బాల సుబ్రమణ్యం తీసుకుంటూ ఉండగా ఏసీబీ సిబ్బంది దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆర్ఐ బాలసుబ్రమణ్యంపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచను న్నట్లు డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064కు సమా చారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డిఎస్పి చెప్పారు.

## గురుకుల ఘటన పునరావృతం కాకూడదు



నిర్లక్ష్యం వహించిన ఇతర సంబంధిత అధికారులకు కూడా మెమోలు జారీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా భద్రత,మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు,ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు. తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనం తప్పనిసరిగా అందించాలని, ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆహార కమిటీ పర్యవేక్షణలో, ప్రతి రోజు భోజన నాణ్యతను పరిశీలించి, ఇద్దరు విద్యార్థుల సంతకాలతో రికార్డులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. మెనూలో పేర్కొన్న ఆహార పదార్థాలలో ఏదైనా లోపం ఉంటే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్కూళ్లను లేదా హాస్టల్స్‌ను సందర్శించే సమయంలో తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, స్టోర్ రూమ్, కిచెన్ వంటి కీలక మౌలిక వసతుల పరిస్థితిని తప్పనిసరిగా పరిశీలించాలని, నాణ్యతలేని పురుగుల బియ్యం ఉంటే వెంటనే మార్చుకోవాలని సూచించారు. వసతి గృహాలలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తహసిల్దార్, ఎంపీడీఓ,పోలీస్ అధికారులకు తెలియపరచాలని, తహసిల్దార్ మండల స్థాయి మెజిస్ట్రేట్ కాబట్టి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏమైనా తీవ్ర సమస్యలు తలెత్తితే ఇట్టి విషయాన్ని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు,హాస్టల్స్ ప్రాంగణాలలో అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలని, ముఖ్యంగా బాలికల హాస్టల్స్ విషయంలో మరింత నిఘా పెట్టాలన్నారు. ఈ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి సంఘటన జరిగినా పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని,వసతి గృహాల ప్రతి విషయం పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,అధికారుల నిర్లక్ష్యం, ఇతర వ్యక్తుల ప్రమేయం వల్ల విద్యార్థులు రోడ్లపైకి రావడం జరిగింది అన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో అనధికార వ్యక్తులు, ముఖ్యంగా మహిళల హాస్టల్లో ప్రవేశించకుండా కఠిన నిబంధనలు పాటించాలన్నారు. విద్యా వ్యవస్థలో బయటి వారికి అనుమతించకూడదని, వసతి గృహాల విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.అలాగే పాఠశాలల ఆవరణలో స్థానికులు రాత్రిపూట మద్యం త్రాగడం వంటి చర్యలు పాల్పడే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల స్థాయిలో అధికారులు, పోలీసు విభాగం పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పోలీసు శాఖ జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఆర్డీఓ అలివేలు,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్స్,విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : మంత్రి శ్రీహరి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సామర్థ్యమని రాష్ట్ర మత్స్య,పాడి పరిశ్రమ,క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఉట్కూర్ మండల కేంద్రంలో మంత్రి రేషన్ కార్డులు, ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాల వలన గ్రామీణ పేద ప్రజలకు ఆశావహమైన భవిష్యత్తు నెలకొంటోందన్నారు. ముఖ్యంగా గృహ భద్రత, ఆహార భద్రత, వివాహ సహాయం వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం అమలవుతోందని పేర్కొ న్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ద్వారా నిరాశ్రయ కుటుంబాలకు గృహ కల్పన, రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడంలో ప్రభుత్వం కట్టుబాటుతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను,మండల స్థాయి అధికా రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలంపూర్ ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారుల కాంట్రాక్టు నియామకాలు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 1 (జనం సాక్షి) :**

జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కాంట్రాక్ ప్రాతిపదికన వైద్య పోస్టుల నియామకం కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రమేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్ ఏరియా ఆస్పత్రిలో అవసరమైన గైనకాలజిస్ట్ – 2,జనరల్ సర్జన్– 2, జనరల్ మెడిసిన్– 2, అనస్థిటిస్ట్ – 2, ఈఎన్‌టి – 1, ఆర్థోపెడిక్– 1, పాథాలజిస్ట్– 1, సైక్రియాటిస్ట్ – 1, డెర్మటాలజిస్ట్ – 1 అలాగే అలంపూర్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ నందు జనరల్ మెడిసిన్–1,పెడియాట్రిసియన్ – 1, జిడిఎంఓఎస్, ఎంబిబిఎస్ –2 కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సుకరింటెండెంట్ డాక్టర్ రమేష్ చంద్ర ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తుదారులు ఈనెల 07 తేదీన అలంపూర్ ఏరియా హాస్పిటల్, అలంపూర్ క్రాస్ రోడ్, పుల్లూర్ – నందు వాక్ – ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన కోరారు.

## నూతన మహిళా సమైక్య ఏపీఎంగా రాములు

**చిన్న శంకరంపేట ఆగస్టు 01(జనం సాక్షి)**



మండల మహిళా సమైక్య ఏపీఎంగా నూతనంగా రాములు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసే ఏపిఎం లక్ష్మీనారాయణ బదిలీపై కొల్చారం వెళ్లారు, నూతనంగా వచ్చిన ఏపిఎం రాములు, రామాయంపేట డిఆర్డిపి, అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. నూతనంగా వచ్చిన ఏపీఎంకు మహిళా సమైక్య సంఘాల సభ్యులు స్వాగతం పలికారు.



## జిల్లా కలెక్టర్‌ను పరామర్శించిన టీచర్స్ జేఏసీ నాయకులు

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 1 (జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి ఆకస్మిక మరణం పొందిన సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన దశ దిన కర్మ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా టీచర్స్ జెఎసి నాయకులు హాజరై కలెక్టర్‌ని పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాతృమూర్తి శాంతమ్మ చిత్రపటానికి పువ్వులు వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని జేఏసీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ జెఏసి చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు విజయకుమార్, కో చైర్మన్ రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, జిల్లా బాధ్యులు సురేందర్ రెడ్డి, సాయి రెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్, ఆంజనేయులు, సీతారాం, సామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 1 (జనం సాక్షి)**




జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జాప్యం కాకుండా త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అలంపూర్ నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డ్ అధికారులు లబ్దిదారులతో ప్రత్యక్షంగా కలసి,నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థలాల్లో వెంటనే మార్కింగ్ చేసి,ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని తెలిపారు. లబ్దిదారులు కేవలం కూలీ, ట్రాక్టర్ రవాణా ఛార్జీ మాత్రమే చెల్లించాలన్నారు. ఇళ్ల వివరాలను 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్' పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అన్ని మండలాలలో పోస్టల్ పింఛన్ పంపిణీ కూడా నిబంధనల మేరకు సమయానికి, పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అద్వాన్స్మెంట్ ఇండెక్స్‌లో వివరాలను ఆన్‌లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,డీపీఓ నాగేంద్రం,ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ సెక్రటరీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## జనహిత యాత్రకు హస్తం శ్రేణులు

**పాపన్నపేట, ఆగస్టు 01 (జనంసాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర శుక్రవారం అందోల్ నియోజకవర్గంలో సంగుపేట నుండి జోగిపేట పార్టీ కార్యాలయం వరకు జరిగింది. ఈ పాద యాత్రకు పాపన్నపేట మండలంలోని పలు గ్రామాల నుంచి హస్తం శ్రేణులు మండల కేంద్రం లోని మంజీరా గార్డెన్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి భారీ సంఖ్యలో అందోల్ నియోజకవర్గానికి తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,గౌస్,ఆకుల శ్రీనివాస్, ఖలీమ్, నరేందర్ గౌడ్, నారాయణ,శ్రీధర్,నాగరాజు,చోటు తదితరులు ఉన్నారు.